## వావ్ ఆంధ్రజ్యోతి ధీర.. అనే "పెన్ పవర్ "శీర్షకు విశేష స్పందన..!

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్,మచిలీపట్నం, మార్చి 27:**
పెన్ పవర్ ప్రచురించిన వావ్ ఆంధ జ్యోతి దీర అనే శీర్షికకు జిల్లా అధికారుల నుండి విశేష స్పందన లభించింది.ప్రభుత్వ భూములను బకాసురులు ఆక్రమించుకొని ఆ భూములలో చెరువులు తొవ్వే ప్రయత్నం చేస్తున్న నేపథ్యంలో "పెన్ పవర్" శీర్షికను ప్రచురించింది. దీనికి స్పందించిన బందరు డివిజన్ రెవెన్యూ అధికారి కె. స్వాతి ఆధ్వర్యంలో రెవెన్యూ యంత్రాంగం సంఘటనా స్థలాన్ని సందర్శించి విచారించటం జరిగింది.ఆ భూములకు సంబంధించిన వివరాలను స్థానిక రెవెన్యూ అధికారుల నుండి ఆర్డిఓ అడిగి తెలుసుకున్నారు.




పెన్ పవర్
గుంటూరు । బాపట్ల । పల్నాడు

## సుందర తీరాన తొలి సంకల్పం..

### ఎమ్మెల్యే నరేంద్ర వర్మ సంతోషం



**పెన్ పవర్ బ్యూరో బాపట్ల మార్చి 27:**
బాపట్ల సూర్యలంక సముద్ర తీర అభివృద్ధికి శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు చేసిన కృషి ఫలించింది. శాసనసభ్యుడుగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిసారి అసెంబ్లీలో 9 నిమిషాలు మాట్లాడి సూర్యలంక పై సానుకూల స్పందన వచ్చే విధంగా ప్రభుత్వాన్ని మెప్పించి, ఒప్పించి సఫలీకృతులయ్యారు. తొలి సమావేశంలోనే సూర్యలంక సముద్ర తీరాని కి 97 కోట్ల రూపాయల నిధులు మంజూరయ్యేలా చేసిన తొలి ప్రయత్నం లోనే తన సంకల్పాన్ని సాధించుకో గలిగారు. సూర్యలంకకు నిధులు మంజూరు చేయటం తనకెంతో సంతోషం కలిగించిందని నరేంద్ర వర్మ అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు బాపట్ల నియోజకవర్గ ప్రజల తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. రెండు తెలుగు రాష్ట్రాల పర్యాటకులను పలకరిస్తూ అద్భుత సుందర మణిహారంగా విరాజిల్లుతున్న సూర్యలంక అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందనటానికి ఇదొక్కటే బలమైన ఉదాహరణ అని ఎమ్మెల్యే నరేంద్ర వర్మ అన్నారు. చీరాల ఓడరేవు నుండి బాపట్ల సూర్యలంక తీరాన్ని కలుపుతూ రహదారి ఆవశ్యకతను తెలియజేస్తూ తాను చేసిన ప్రతిపాదనకు ప్రభుత్వం నుండి సానుకూల స్పందన వస్తుందనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. 97 కోట్ల రూపాయల నిధుల మంజూరు తో బాపట్ల సూర్యలంక అభివృద్ధికి తొలి అడుగు పడిందని పేర్కొన్నారు. రాష్ట్రంలోని అనేక పర్యాటక ప్రదేశాలకు మించి బాపట్ల సూర్యలంక సముద్ర తీరంలో పుష్కలమైన వనరులు ఉన్నాయని తెలిపారు. పర్యాటకులకు అందమైన అనుభూతిని కలిగించే ఒక రమణీయ పర్యాటక కేంద్రంగా సూర్య లంకకు ఉన్న ప్రాధాన్యతను గుర్తించిన ప్రభుత్వం తాను చేసిన ప్రతిపాదనపై వెంటనే స్పందించి నిధులు మంజూరు చేస్తూ ప్రకటన చేయటం తన తొలి సంకల్పానికి లభించిన ఒక గొప్ప సంకేతంగా భావిస్తున్నానని నరేంద్ర వర్మ చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కేంద్రమంత్రి షెకావత్, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ కు ఎమ్మెల్యే నరేంద్ర వర్మ కృతజ్ఞతలు తెలిపారు.

## జగన్ అవినీతి, అనాలోచనలకు బలైన ప్రాజెక్ట్ పూర్తికి కూటమిప్రభుత్వం ధృఢ సంకల్పంతో పనిచేస్తోంది : ప్రత్తిపాటి

**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, మార్చి 27 :**
జగన్ కమీషన్ల కక్కుర్తి, కన్నింగ్ ఆలోచనలకు బలిపీఠమెక్కి పోలవరాన్ని పూర్తిచేయడమే లక్ష్యంగా కూటమిప్రభుత్వం అడుగులేస్తోందని, ప్రాజెక్ట్ ను అనుకున్నవిధంగా పూర్తి చేయాలన్న ధృఢ చిత్తంతో చంద్రబాబు ఉన్నారని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. 9 నెలల్లో మూడోసారి చంద్రబాబు పోలవరం ప్రాజెక్ట్ పరిశీలన చేస్తున్నారని, జగన్ మోసానికి బలైన నిర్వాసితులకు అండగా నిలవనున్నారని మాజీమంత్రి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కన్నింగ్ ఆలోచనలు, కమీషన్ల కక్కుర్తితో గతపాలకులు పోలవరాన్ని బలిపీఠం ఎక్కించారు.. జగన్ అవినీతి, అనాలోచనలకు బలైన ప్రాజెక్ట్ పూర్తికి కూటమిప్రభుత్వం ధృఢ సంకల్పంతో పనిచేస్తోంది. గత ప్రభుత్వ మోసాలకు బలైన నిర్వాసితుల రక్షణే ప్రజాప్రభుత్వ తొలి ప్రాధాన్యత. కన్నింగ్ ఆలోచనలు, కమీషన్ల కక్కుర్తితో గత పాలకులు పోలవరాన్ని బలిపీఠం ఎక్కించారు. తెలుగు ప్రజల జీవనాడిని జీవచ్ఛవంగా మార్చిన ఘనత జగన్ ది. రివర్స్ టెండరింగ్ డ్రామాలతో పోలవరాన్ని రివర్ లో ముంచేశాడు. అధిక పరిహారం ఆశచూపి నిర్వాసితులను నమ్మించి కొండలు గుట్టల పాలు చేశాడు. వరదలవేళ వారికి సరైన ఆహారం, తాగునీరు కూడా అందించలేదు. వైసీపీప్రభుత్వ వంచనతో విసిగిపోయిన ప్రాజెక్ట్ నిర్వాసితులు ఒకానొకదశలో తమఊళ్లను తెలంగాణ ప్రభుత్వంలో కలపాలని మొరపెట్టుకునే పరిస్థితికి వచ్చారు. స్వార్థ ప్రయోజనాలతో పొరుగురాష్ట్రంతో లాలూచీపడి ప్రాజెక్ట్ ఎత్తుతగ్గించింది గత ప్రభుత్వం కాదా? కాళేశ్వరం ప్రాజెక్ట్ ప్రారంభోత్సవానికి వెళ్లడం ద్వారా పోలవరం నిర్మాణాన్ని, రాష్ట్ర రైతాంగ ప్రయోజనాలను, ప్రజల నీటి అవసరాలను జగన్ ప్రశ్నార్థకంగా మార్చలేదా?



**జగన్ 5 ఏళ్లలో 5 శాతం పనులు చేయలేదు..**
జగన్ సర్కార్ నిర్లక్ష్యం, 2020వరదలు ప్రాజెక్ట్ నిర్మాణంపై నీలినీడలు కమ్ముకునేలా చేశాయి. ప్రాజెక్ట్ డయాఫ్రమ్ వాల్, గైడ్ బండ్ దెబ్బతిన్నా కూడా జగన్ ప్రాజెక్ట్ పరిశీలించి నష్టనివారణ చర్యలపై ఆలోచన చేయలేదు. టీడీపీ హయాంలో 72శాతం పూర్తైన ప్రాజెక్ట్ పనుల్లో, జగన్ 5 ఏళ్లలో5 శాతం పనులు కూడా చేయలేదంటే ఎంత నిర్లక్ష్యమో ఆలోచించండి. ఆఖరికి నీళ్లు వదిలితే రైతులు చంద్రబాబు పేరు చెప్పుకుంటారన్న అక్కసుతో పట్టిసీమ మోటార్లు కూడా ప్రారంభించని సంకుచిత స్వభావి జగన్. వైసీపీనేతలు ప్రాజెక్ట్ కాలువగట్లను తవ్వేసి మట్టిని అమ్ముకుంటున్నా ముఖ్యమంత్రిగా జగన్ స్పందించలేదు. రాష్ట్రాన్నే తవ్వేసుకున్నా పర్లేదన్నట్లుగా వ్యవహరించాడు.

**రాష్ట్రంలో కరువు లేకుండా చేయాలన్నదే చంద్రబాబు జీవితాశయం..**
గత ప్రభుత్వంలా కేంద్ర నిధుల్ని సొంతానికి వాడుకునేది లేదని, మరీ ముఖ్యంగా పోలవరం నిధుల్ని దారిమళ్లించే ఆలోచన లేదన్న చంద్రబాబు వ్యాఖ్యలు ప్రాజెక్ట్ పూర్తిపై ఆయనకున్న చిత్తశుద్ధికి నిదర్శనం. కేంద్రప్రభుత్వ సహకారంతో ఎట్టిపరిస్థితుల్లో ప్రాజెక్ట్ పూర్తిచేసి, రాష్ట్రంలో కరవుకు తావులేకుండా చేయాలన్నదే చంద్రబాబు జీవితాశయం. ప్రాజెక్ట్ ను కూటమిప్రభుత్వం కృతనిశ్చయంతో పూర్తిచేయడం, జగన్ కు కన్నీళ్లు మిగలడం ఖాయం అని పుల్లారావు తేల్చిచెప్పారు.

### వచ్చే మే నెల 1 వ తేదీ నాటికి కృష్ణా జిల్లాను మొట్టమొదటి నాటు సారా రహిత జిల్లాగా

## ప్రకటించేందుకు సమన్వయంతో కృషి

### రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రివర్యులు కొల్లు రవీంద్ర.



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, మచిలీపట్నం, మార్చి 27:**
గురువారం నగరంలోని కలెక్టరేట్ మీకోసం సమావేశ మందిరంలో ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో నవోదయం 2.0 – నాటు సారా నిర్మూలన కార్యక్రమం పై జిల్లా సమన్వయ కమిటీ సమావేశం జరిగింది.
ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర గనులు భూగర్భవనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నాటు సారా పై ప్రజల్లో అవగాహన కలిగించి రాష్ట్రంలో నాటు సారాను నిర్మూలించడానికి నవోదయం కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామాలు, పట్టణాల్లో అవగాహన సదస్సులు ప్రచార కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించి నాటు సారా వినియోగం వల్ల కలిగే అనారోగ్య సమస్యలు, సామాజిక ఆర్థిక దుష్ప్రభావాలను వివరించడంలో సహాయం అందించడమే కాకుండా నాటు సారాను సేవించడం వల్ల కలిగే ప్రమాదాలపై ప్రజలలో అవగాహన పెంచి నాటు సారా రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమం అమలు చేస్తున్నామన్నారు. ఇందులో భాగంగా ఎక్సైజ్, పోలీసు, రెవెన్యూ అధికారులు అందరూ కలిసికట్టుగా కృషిచేసి వచ్చే మే నెల ఒకటో తేదీ నాటికి జిల్లాను నాటు సారా రహిత జిల్లాగా ప్రకటించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. 2016లో నవోదయం చేపట్టినప్పుడు ఎక్సైజ్ మంత్రిగా తాను 13 జిల్లాలకు గాను 11 జిల్లాలను నాటు సారా రహిత జిల్లాలుగా ప్రకటించడం జరిగిందన్నారు. తదుపరి ఎక్సైజ్ డిపార్ట్మెంట్లో ఎన్ఫోర్స్మెంట్ లేదని, రాష్ట్రం ఆదాయం లేక బాగా నష్టపోయిందన్నారు. ప్రజలు అనారోగ్యం పాలయ్యారన్నారు. 2019 మొదట్లో తెలంగాణకు మనకు ఎక్సైజ్ ఆదాయంలో 4 వేల కోట్ల రూపాయల తేడా ఉండేదని, అదే 2024 లో చూస్తే 40 వేల కోట్ల రూపాయల తేడా ఉందన్నారు. తమ ప్రభుత్వం వచ్చాక ఎక్సైజ్ శాఖలో అధికారులు సిబ్బందిచే నిర్మాణాత్మకంగా పనిచేయిస్తున్నామన్నారు. నాటు సారా తయారీలో మురికి కుంటల నీరు, పనికిరాని నల్ల బెల్లం, యూరియా ,చెత్త, మట్టి కలిపి ఉపయోగిస్తారని స్పష్టంగా ప్రజలకు వివరించాలని సూచించారు. నాటు సారా సారా కాచే వారిని గుర్తించి ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ కార్పొరేషన్ల ద్వారా, సిఎస్ఆర్ నిధుల ద్వారా వారిని ఆదుకోవడం జరుగుతుందన్నారు. ఈసారి బడ్జెట్లో నవోదయం కార్యక్రమానికి 10 కోట్ల రూపాయలను కేటాయించడం జరిగిందన్నారు గంజాయి నిర్మూలనకుపై కూడా చాలా సీరియస్ గా చర్యలు తీసుకోవాలని అన్నారు
మచిలీపట్నం ప్రభుత్వ ఆసుపత్రిలో ఒక డి అడిక్షన్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ మాట్లాడుతూ నవోదయం కార్యక్రమం పై ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను తప్పనిసరిగా అమలు చేయాలన్నారు. గ్రామాల్లో నాటుసారా కాచిన, అమ్మిన తీవ్రమైన నేరంగా పరిగణించాలని ఎక్కడ ఎవరు కాస్తున్నారు, ఎవరు అమ్ముతున్నారు నిఘా ఉంచి ఏ బి సి కేటగిరీలోని వారిని గుర్తించి వారిపై తగిన విధంగా చర్యలు తీసుకోవాలన్నారు .అవసరమైతే పి.డి. చట్టాన్ని కూడా జాగ్రత్తగా బనాయించాలన్నారు. ఇందుకోసం సచివాలయం, అంగనవాడి, ఏఎన్ఎం తదితర సిబ్బంది సేవలను కూడా వినియోగించుకోవాలన్నారు. జిల్లా పోలీసు అధికారి ఆర్ గంగాధర్ రావు మాట్లాడుతూ నాటు సారా నిర్మూలనకు పోలీస్ శాఖ పరంగా సంపూర్ణ సహకారం అందిస్తామన్నారు.జిల్లాలో 8 డ్రోన్లు అందుబాటులో ఉన్నాయని వాటిని మారుమూల ప్రాంతాల్లో ఎవరు ఎక్కడ నాటు సారా కాచిన తెలుసుకునే విధంగా వినియోగంలోకి తెచ్చామన్నారు జిల్లాలో 200 కేసులు పట్టుకున్నామని అక్రమంగా తరలిస్తున్న మందు సీసాలను నాశనం చేసేందుకు ఉన్నతాధికారుల అనుమతి కోరామని, అనుమతి రాగానే వాటిని నాశనం చేస్తామని మంత్రికి వివరించారు అంతకు మునుపు ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ కృష్ణాజిల్లాలో 14 గ్రామాల్లో సారా నాటు సారా కాశి అమ్ముతున్నట్లు గుర్తించామని వాటిని ఏబీసీ కేటగిరీలుగా విభజించామని ముఖ్యంగా మచిలీపట్నం పెడన, గూడూరు, బంటుమిల్లి, గన్నవరం మండలాల్లో సారా కాచి అమ్ముతున్నట్లు గుర్తించామని, ఇప్పటివరకు 129 కేసులు బనాయించి 73 మందిని అరెస్టు చేశామని, నాటు సారా సమాచారం అందించేందుకు టోల్ ఫ్రీ నెంబర్ 14405 ఫోన్ చేసి చెప్పాలని కోరుతున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు, జిల్లా కలెక్టర్ అధికారులు తో కలసి ఎక్సైజ్ శాఖ రూపొందించిన గోడ పత్రాలు, కరపత్రాలు ఆవిష్కరించారు. అనంతరం గుడివాడకు చెందిన కళాభారతి వీరయ్య ప్రశాంత్ , తేజ కళాజాత బృందం నాటు సారా తాగడం వల్ల కలిగే దుష్ప్రభావాలను వివరించింది. తదనంతరం మంత్రివర్యులు నాటు సారా వల్ల కలిగే దుష్ఫలితాలను తెలియజేసే ప్రచార వాహనాన్ని ప్రారంభించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ చంద్రశేఖర రావు, ఎక్సైజ్ శాఖ సహాయ కమిషనర్ శ్రీనివాస చౌదరి, సూపరింటెండెంట్ గంగాధర్ రావు, సహాయ సూపరింటెండెంట్ భార్గవ్, మచిలీపట్నం, ఉయ్యూరు ఆర్డిఓలు స్వాతి, హేలాషరూన్ డి ఆర్ డి ఏ, డ్వామా పీడీలు హరిహరనాథ్, శివప్రసాద్ డిఎస్పి సిహెచ్ రాజా పలువురు ఎక్సైజ్ శాఖ సిబ్బంది తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## తొలిసారి బాపట్లకు రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి రాక





**పెన్ పవర్ బ్యూరో బాపట్ల మార్చి 27**
రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ తొలిసారి బాపట్ల నియోజకవర్గానికి రానున్నట్లు తెలిపారు వి హోటల్స్ యాజమాన్యం. బాపట్ల మండలంలోని కృపా నగర్ సమీపంలో ఉన్న వి హోటల్ వద్ద నూతనంగా నిర్మించిన వాటర్ పార్క్ ను నేడు రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ప్రారంభించనున్నారని తెలిపారు వి హోటల్స్ యం.డి సందీప్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చుట్టుపక్కల ప్రాంతంలో ఎక్కడలేని విధంగా బాపట్ల నియోజకవర్గంలో టూరిజం అత్యాధునికంగా అభివృద్ధి చెందిన విషయం మనందరికీ తెలిసినదే అయితే మారుతున్న కాలాన్ని బట్టి టెక్నాలజీకి అతి చేరువులో ఉండే విధంగా ప్రజలకు సౌకర్యంగా, పర్యాటక ప్రాంతంలో వాటర్ పార్కును నిర్మించడం జరిగిందని ఆయన తెలియజేశారు. వి హోటల్స్ లో వాటర్ పార్క్ అనేది ఎంతో ప్రత్యేకమైనదని ఆయన కొనియాడారు. నేడు జరగబోయే కార్యక్రమానికి బాపట్ల శాసనసభ్యులు వేగేసేన నరేంద్ర వర్మ, చీరాల శాసనసభ్యులు యం. యం.కొండయ్య, జిల్లా కలెక్టర్ జే వెంకట మురళి, జిల్లా జాయింట్ కలెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా ఎస్పీ తుషార నుండి ఇతర ప్రజాప్రతినిధులు హాజరు అవుతున్నారని వి హోటల్స్ యం.డి సందీప్ తెలియజేశారు.

# ఎంతో గొప్ప చరిత్ర కలిగిన ఆర్టీసీని కాపాడుకుంటూ అభివృద్ధి పథంలో నడిపించుకోవాలి

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, మచిలీపట్నం, మార్చి 27:**

మచిలీపట్నం ఆర్టీసీ డిపోలో జిల్లా డిస్పెన్సరీ నూతన భవనాన్ని ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు,ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమల రావు తో కలిసి మంత్రి కొల్లు రవీంద్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిస్పెన్సరీలో ఏర్పాటు చేసిన సదుపాయాలను అధికారులతో కలిసి పరిశీలించారు. మచిలీపట్నం నుండి రేపల్లె, బాపట్ల, చీరాల మీదుగా ఒంగోలు బస్సు సర్వీసులను జెండా ఊపి ప్రారంభించారు.- ఆర్టీసీ సిబ్బంది కోసం నూతన డిస్పెన్సరీ ఏర్పాటు చేయడం సంతోషంగా ఉంది. ఆర్టీసీ చైర్మన్ గా తొలి అధికారిక సమావేశంలోనే ఇలాంటి గొప్ప కార్యక్రమం చేపట్టడం అభినందనీయం- ఎంతో గొప్ప చరిత్ర కలిగిన ఆర్టీసీని కాపాడుకుంటూ, అభివృద్ధి పథంలో నడిపించుకోవాలి. ప్రయాణికుల కోసం నిరంతరం శ్రమించే కార్మికుల సేవలు ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలి. 50వేల ఉద్యోగులు, 8వేల మంది ఒప్పంద ఉద్యోగులతో అతిపెద్ద వ్యవస్థగా నిలిచింది.- పేదలకు ఆర్టీసీ అందించే సేవలు ఎప్పటికీ



మరచిపోలేం. రైతులు, విద్యార్థులు, ఉద్యోగులకు ఆర్టీసీ సేవలు చిరస్మరణీయం. -ప్రైవేటు ట్రావెల్స్ రవాణా వ్యవస్థ మొత్తాన్ని చాలెంజ్ గా మార్చిన నేపథ్యంలో ఆర్టీసీ కూడా అదే స్థాయిలో అడుగులు వేయాలి - ఇప్పటికే కార్గోను ప్రారంభించడం ద్వారా ఆదాయం పెరిగింది. ఆర్టీసీలో ఎలక్ట్రిక్ బస్సులు ప్రవేశపెట్టే ఆలోచనలో ప్రభుత్వం ముందుకు వెళ్తోంది. విద్యుత్ వాహనాల వినియోగం పెంచడం ద్వారా ఖర్చులు తగ్గించుకునే అవకాశం ఉంటుంది- విలీనం పేరుతో గత పాలకులు ఆర్టీసీని అవస్తలపాలు చేశారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రభుత్వానికి భారం అయినప్పటికీ అమలు చేసి చూపిస్తాం. ఆర్టీసీ కార్మికుల కోసం డిస్పెన్సరీ ఏర్పాటు చేసుకోవడం సంతోషంగా ఉంది. ఉద్యోగులకు మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించాలని కోరుతున్నాను భవిష్యత్ వైద్య సమస్యలను కూడా గుర్తించే సాంకేతికత అందుబాటులోకి వచ్చింద- అవసరమైతే స్వేచ్ఛ ట్రస్ట్ ద్వారా మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేస్తాం అని తెలిపారు.ఆర్టీసీ అనేది ప్రజల జీవితాల్లో ప్రత్యేకమైన స్థానం కలిగి ఉంది. ప్రతి ఒక్కరికీ ఆర్టీసీతో అనుబంధం ఉంటుంది. కార్మికులకు అండగా కూటమి ప్రభుత్వం ఉంటుంది. ఎలాంటి సమస్య ఉన్నా.. ప్రభుత్వం దృష్టికి తీసుకు రావాలని మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు.

## కృష్ణారెడ్డికి నివాళులర్పించిన గంగసాని, వైసీపీ నాయకులు



**పామూరు, పెన్ పవర్, మార్చి 27.**

లివర్ సంబంధిత వ్యాధితో చనిపోయిన ఇర్రి కృష్ణారెడ్డి (ఉపాధ్యాయుడు) మృతదేహాన్ని సందర్శించిన పామూరు మండల వైసీపీ అధ్యక్షుడు గంగసాని హుస్సేన్ రెడ్డి వైసిపి నాయకులతో కలిసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మీకు తోడుగా ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమములో మండల పార్టీ అధ్యక్షులు గంగసాని హుస్సేన్ రెడ్డి, సీనియర్ నాయకులు కల్లూరి రామిరెడ్డి, గట్లా విజయ భాస్కర్ రెడ్డి, జొన్నలగడ్డ గోవిందయ్య, తుపాకుల అంజి, మాదిరెడ్డి వెంకట నారాయణ రెడ్డి, ఇర్రి వినోద్ రెడ్డి, యాట రాఘవేంద్ర, పిక్కిలి ప్రవీణ్ నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు.

## ముందస్తు చికిత్స కోసం 5 లక్షల ఎల్ఓసి సీఎం సహాయనిధి అందజేసిన : ప్రతిపాటి పుల్లారావు



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, మార్చి 27 :**

చిలకలూరిపేట :రూరల్ మండలం కావూరు గ్రామానికి చెందిన కోమటినేని మురళి కృష్ణ కి ముందస్తు చికిత్స కోసం సీఎం సహాయనిధి నుండి 5 లక్షల రూపాయల %ఉల్పు% ను మాజీ మంత్రి, నియోజకవర్గ శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు అందజేశారు.అనంతరం ప్రత్తిపాటి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పేద ప్రజల గురించి నిరంతరం ఆలోచించే ప్రభుత్వం అని, ఎంతోమందికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆదుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నియోజకవర్గ కన్వీనర్ తోట రాజా రమేష్, తెలుగుదేశం పార్టీ రూరల్ మండలం అధ్యక్షులు జవ్వాజి మదన్ పాల్గొన్నారు.

## సమాజవాది పార్టీ ఆధ్వర్యంలో బాపట్లలో చలివేంద్రం ప్రారంభం






**పెన్ పవర్ బ్యూరో బాపట్ల మార్చి 27:**

సమాజవాది పార్టీ ఆంధ్రప్రదేశ్ బాపట్ల జిల్లా ఆధ్వర్యంలో గురువారం నాడు స్థానిక శాసనసభ్యులు నరేంద్ర వర్మ రాజు గారి శు భాకాంక్షలతో స్థానిక జిబిసి రోడ్ లోని సమాజవాది పార్టీ జిల్లా కార్యాలయం దగ్గర (మేధ కాలేజ్ ప్రాంగణం) పాదచారులు ప్రయాణికులు మొదలైన వారికి చల్లని మంచి నీటిని ఉచితంగా సరఫరా చేసే చలి వేంద్రం ఏర్పాటు చేయబడినది. స్థానిక సాల్వేషన్ ఆర్మీ విలియం బూత్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ దాసరి శ్యామ్ లివింగ్ స్టన్ చలివేంద్రం ప్రారంభిస్తూ వేసవి కాలంలో ఇటువంటి సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూ సమాజవాది పార్టీ బాపట్ల ప్రజల మన్నన పొందటం చాలా హర్షనీయమని పేర్కొన్నారు. కార్యక్రమ నిర్వాహకుడు సమాజవాది పార్టీ బాపట్ల జిల్లా అధ్యక్షుడు మేద శ్రీనివాసరావు మాట్లాడుతూ సమాజవాది పార్టీ వ్యవస్థాపకులు ఆధునిక భారతదేశంలో అభిమానులచే నేతాజీ అని పిలి పించు కొన బడడిన కీర్తిశేషులు ములాయం సింగ్ యాదవ్ సోషలిస్ట్ ఆశయాలకు అనుగుణంగా మాజీ ముఖ్యమంత్రి జాతీయ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ నాయకత్వ అడుగుజాడలలో పయనిస్తూ సమాజవాది పార్టీ బాపట్ల జిల్లా శాఖ సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతుందని తెలియజేశారు మంచినీరు కూడా డబ్బు పెట్టి కొనవలసిన పరిస్థితి ఏర్పడిన రోజులలో వేసవి కాలంలో ప్రయాణికుల దాహార్తి ని తీర్చుడానికి చల్లని మంచి నీటిని ఉచితంగా ఏర్పాటు చేయడం జరిగిందని భవిష్యత్తులో పెద్దల సహకారంతో వివిధ సామాజిక కార్యక్రమంలు నిర్వహించడం జరుగుతుందని వెల్లడించారు. తదనంతరం చలివేంద్రం ప్రారంభ సందర్భంగా తొలిరోజు చల్లని మజ్జిగ సుమారుగా 500 మందికి పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ కౌన్సిలర్ జెట్టి జోసెఫ్ మద్ది బోయిన తాతయ్య పిన్ని బోయిన వెంకటేశ్వర్లు బోయిన సూరిబాబు కాండ్రు శరత్ కుమార్ మొర్ల చిన వెంకటేశ్వరరావు కొమ్మన బోయిన ఫణింద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# శీలంవారిపల్లిలో ఏప్రిల్1 నుంచి 22వ ఆర్.సి.సి క్రికెట్ టోర్నమెంట్




**చంద్రశేఖరపురం, పెన్ పవర్ మార్చి 27**

చంద్రశేఖరపురం మండలంలోని శీలంవారిపల్లి గ్రామంలో శ్రీరామనవమి పండుగ సందర్భంగా ప్రకాశం, పొట్టి శ్రీరాములునెల్లూరు జిల్లాల స్థాయిలో టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ ను తేదీ 1-04-2025 నుండి 7-04-2025 వరకు నిర్వహించనున్నట్లు ఆర్.సి.సి క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీరామనవమి పండుగ సందర్భంగా గత 21 సంవత్సరాలు నుండి క్రికెట్ టోర్నమెంటును నిర్వహిస్తున్నామని తెలిపారు ఏప్రిల్ 1వ తేదీ కనిగిరి మాజీ శాసనసభ్యులు కదిరి బాబురావు ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ పోటీలలో గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతి స్పాన్సర్ కదిరి ప్రకాష్ రావు అండ్ బ్రదర్స్ ద్వారా రూ.50,116/-మరియు షీల్డ్, స్పాన్సర్ కదిరి ప్రకాశరావు, ద్వితీయ బహుమతి స్పాన్సర్ మునగల ప్రవీణ్ ద్వారా రూ.30,116/-మరియు షీల్డ్, తృతీయ బహుమతి స్పాన్సర్ కదిరి రత్నం కుమారుడు శివ ద్వారా రూ.20,116/-మరియు షీల్డ్, చతుర్ద బహుమతి స్పాన్సర్ ఇరగని చలపతి ద్వారా రూ.10,116/-మరియు షీల్డ్, మ్యాన్ ఆఫ్ ది సిరీస్ స్పాన్సర్ షేక్ ఖాజావలి ద్వారా రూ.3,116/-మరియు షీల్డ్, ప్రతి మ్యాచ్ కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ బహుమతి స్పాన్సర్ కంటే వేణు బహుకరిస్తారని తెలిపారు క్రీడాకారులకు భోజన వసతి సదుపాయమును మునగల వెంకటనారాయణ, పోతంశెట్టి రాజేష్ కల్పించాలని తెలిపారు. మూరం నారాయణరెడ్డి, కోయిలంపాడు సర్పంచ్ షేక్ ఖాదర్ బీ బుజ్జి, కొట్టే శ్రీనివాసులు, శంకర శెట్టి ఆదినారాయణ అండ్ బ్రదర్స్, రావూరి కిరణ్ మరియు శీలంవారిపల్లి యూత్ ఫోర్స్ టోర్నమెంట్కు సహాయ సహకారాలు అందించారని తెలిపారు. క్రీడాకారులు ఎవరికిట్టు వారే తెచ్చుకోవలెను క్రికెట్ టీంకు టెన్నిస్ బాల్ ఫ్రీగా ఇస్తామని అన్నారు ఎంట్రీ ఫీజు ఆఖరు తేదీ 31వ తేదీ లోపు 500 రూపాయలు చెల్లించి నమోదు చేసుకొని పోటీలలో పాల్గొనాలని తెలిపారు పూర్తి వివరాలకు ఫోన్ నెంబర్: 9493355202,7013898748,6362367650 ఫోన్ చేసి సంప్రదించాలని తెలిపారు.

# శానిటేషన్ సిబ్బంది ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతూ, వారి ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవాలి..!

*నాగార్జున పబ్లిక్ స్కూల్ అధినేత, వి. సుందర రామ్*

**స్టాఫ్ రిపోర్టర్,పెన్ పవర్, మచిలీపట్నం,మార్చి 27:**

మచిలీపట్నం నగర కార్పొరేషన్ 45వ డివిజన్ పరిధిలోని శానిటేషన్ సిబ్బందికి నాగార్జున పబ్లిక్ స్కూల్ అధినేత , వి. సుందర రామ్ శానిటేషన్ సిబ్బంది కి వారి ఆరోగ్యం పై అవగాహన కల్పించి గురువారం డివిజన్ శానిటేషన్ సిబ్బందికి హ్యాండ్ గ్లౌజులు, టోపీలు ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి నాగార్జున పబ్లిక్ స్కూల్ అధినేత, వి. సుందర రామ్ మాట్లాడుతూ శానిటేషన్ సిబ్బంది సేవలు మరువలేనివి అని, ప్రతినిత్యం ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే విధంగా ఎండనక, వాననక, చలి అనక తెల్లవారుజాము నుండి తడి చెత్త, పొడి చెత్త వేరు చేస్తూ ఇంటింటికి వెళ్లి చెత్త తీసుకుని , డ్రైనేజీలు శు భ్రపరుస్తూ ప్రజలను రోగాల బారి నుండి కాపాడుతూ శానిటేషన్ సిబ్బంది ప్రజలకు చేస్తున్న సేవలు ఎప్పటికీ మరువలేనివి అన్నారు. మచిలీపట్నం నగరం అభివృద్ధిలో శానిటేషన్ సిబ్బంది చేసే సేవలు ఎప్పటికీ చిరస్మరణీయంగా నిలిచిపోతాయి అన్నారు. శానిటేషన్ సిబ్బందికి ఏ కష్టం వచ్చినా ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంతో పాటు మనందరిపై కూడా ఉంది అన్నారు. ప్రతినిత్యం ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే విధంగా పనిచేసే శానిటేషన్ సిబ్బందికి అవసరమైన పరికరాలు ఏర్పాటు చేయుటలో ప్రభుత్వంతో పాటు స్వచ్ఛంద సంస్థలు, వివిధ సేవా సంస్థలు కూడా ముందుకు వచ్చి శానిటేషన్ సిబ్బందికి ఆరోగ్య సమస్యలపై అవగాహన కూడా కల్పిస్తూ శానిటేషన్ సిబ్బంది కి మనమందరం అండగా నిలవాలి అన్నారు. నాగార్జున పబ్లిక్ స్కూల్ సహకారంతో 45వ



డివిజన్ సచివాలయ శానిటేషన్ సిబ్బందికి ఉపయోగపడే విధంగా డివిజన్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, పి. వి. ఫణి కుమార్ సూచనలతో గ్లౌజులు, టోపీలు అందజేయడమైనది అన్నారు.ఈ కార్యక్రమంలో 45 డివిజన్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, పి. వి. ఫణి కుమార్, 45వ డివిజన్ సచివాల అడ్మిన్, షేక్ అల్లాబక్షు, డివిజన్ శానిటేషన్ సచివాలయ సెక్రెటరీ, మాచవరపు మానస, డివిజన్ శానిటేషన్ మేస్త్రి, బట్రాజు రామ శేఖర్, తదితర సచివాలయ శానిటేషన్ వర్కర్లు పాల్గొన్నారు.

# డంపింగ్ యార్డ్ సమస్య పరిష్కారానికి చర్యలు



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, మచిలీపట్నం, మార్చి 27:**

డంపింగ్ యార్డులో సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు మునిసిపల్ చైర్మన్;;కటకం నాగ కుమారి ప్రసాద్ అన్నారు. గురువారం మున్సిపల్ కమిషనర్ ఎం గోపాల్ రావు, మునిసిపల్ అధికారులతో కలిసి మునిసిపల్ చైర్మన్ కటకం నాగకుమారి ప్రసాద్ మచిలీపట్నం- గుడివాడ జాతీయ రహదారి 216 ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి;;సమీపంలోని డంపింగ్ యార్డ్‌ను పరిశీలించారు. అక్కడ పేరుకుపోయిన చెత్త గుట్టలను, అందులోంచి వెలువడుతున్న పొగను పరిశీలించారు. చెత్తను గుట్టలుగా వేయడం వల్ల కాక పెరిగి పొగవస్తోందని, తక్షణమే డంపింగ్ యార్డ్‌ను పక్కనే ఉన్న చెరువులోని నీరు ద్వారా మోటార్ల సహాయంతో ఆ చెత్తను తడపడం వల్ల పొగను చాలావరకు నియంత్రించవచ్చని సూచించారు.ప్రజలు డంపింగ్ యార్డ్‌నుంచి ఇబ్బందులు పడకుండా తీసుకోవాల్సిన అన్ని చర్యలు చేపట్టాలని సూచించారు. డంపింగ్ యార్డ్‌లో పచ్చదనం పెంపొందించేలా పెద్దఎత్తున మొక్కలు నాటడంతోపాటు దుర్గంధాన్ని చాలావరకు తగ్గించవచ్చని అన్నారు. పెడన పట్టణ;;పురపాలక పరిధిలో ఉత్పత్తి అయ్యే చెత్తను;;గుడివాడ రోడ్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి సమీపంలోని డంపింగ్‌యార్డ్‌కు తరలిస్తున్నారు. ప్రతీరోజు 25;;టన్నుల వరకు చెత్త ఉత్పత్తి అవు తుండటంతో సేకరించిన చెత్తనంతా డంపింగ్‌యార్డ్‌లో కుప్పలుగా పోస్తున్నారు. ఈ చెత్తకుప్ప నుంచి పొగ జనరేట్ అయి సమీప ఇళ్ల ప్రజలు మరియు వాహనదారులకు;;తీవ్ర ఇబ్బంది పడుతున్నారు.మునిసిపల్ చైర్మన్ పరిశీలనతో సమస్య పరిష్కారం అవుతుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఈ కార్యక్రమంలో వహాబ్ ఖాన్, శానిటేషన్ ఇంచార్జి ఇన్స్పెక్టర్,సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఒప్పిచర్ల ఉప సర్పంచ్ గా గంగనపల్లి పుష్పలత ఏకీగ్రీవం



**పెన్ పవర్ కారంపూడి మార్చి 27**

ఒప్పిచర్ల ఉప సర్పంచ్ గా టీడీపీ వీర మహిళా గంగనపల్లి పుష్పలత కు పలు వార్డు సభ్యులు వారు గురువారం మద్దతు తెలిపి ఏకీగ్రీవంగా ఉప సర్పంచ్ గా .. ఎన్నుకున్నారు. ఉప సర్పంచ్ గా ఎన్నుకోబడిన పుష్పలత చేత ఒప్పిచర్ల ఎన్నికల అధికారి వెంకటేష్ ప్రమాణ స్వీకారం చేయించారు. ఒప్పిచర్ల ఉప సర్పంచ్ పదవిని టిడిపి పార్టీ కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా పుష్పలత మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి తోడ్పడి ఉంటారని ఆమె తెలిపారు. గ్రామంలో ప్రతి సమస్యను పరిష్కరించే విధంగా కృషి చేస్తానని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, వార్డ్ మెంబర్లు టీడీపీ నేతలు తదితరులు పాల్గొన్నారు.

## మేజర్ పంచాయతీ ఉపసర్పంచ్ పదవి టిడిపి కైవసం

**ఉప సర్పంచ్‌గా బాణావత్ సరస్వతి బాయ్ ఏకగ్రీవం**




**పెన్ పవర్ కారంపూడి మార్చి 27**

కారంపూడి మేజర్ పంచాయతీ లో గురువారం జరిగిన గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ పదవిని టిడిపి ఏకగ్రీవంగా కైవసం చేసుకుంది. గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ ఎన్నిక ఎన్ఎస్పి ఏఈ ఎన్నికల అధికారి యరపతినేని రామయ్య ఆధ్వర్యంలో జరిగింది. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో 15వ వార్డుకు చెందిన బాణావత్ సరస్వతి బాయ్ ని గ్రామంలో పలు వార్డు సభ్యులు ఉప సర్పంచ్ గా ఏకీగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికైన సభ్యురాలు కి ఎన్నికల అధికారి యరపతినేని రామయ్య ధ్రువీకరి పత్రం అందజేసి .. ఆమె చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మేజర్ పంచాయతీలో సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తారని అని అన్నారు. ఈ కార్యక్రమంలో పంగులూరి. అంజయ్య, కాటికల బాలకృష్ణ, నాగుల నాయక్, తండా మస్తాన్ జానీ ఎస్ పి ఆర్ కృష్ణ, బాణావత్ బాలు నాయక్, పలిశెట్టి రాఘవ గ్రామ ప్రజలు, వార్డ్ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

## గ్రీవెన్స్ కార్యక్రమంలో పాల్గొన్న చీరాల ఎమ్మెల్యే

**చీరాల, పెన్ పవర్, మార్చి 27**

మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయం నందు గురువారం గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చీరాల టీడీపీ ఎమ్మెల్యే మద్దులూరి మాల కొండయ్య పాల్గొని ఆయా సమస్యలపై వచ్చిన ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఆయనతోపాటు లీడ్ క్యాంప్ ఛైర్మన్ పిల్లిమాణిక్యరావు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.అనంతరం వారిద్దరూ ప్రజల సమస్యలపై చర్చించారు.



## ఆధార్ నమోదు కేంద్రాన్ని మండల వాసులు సద్వినియోగం చేసుకోవాలని కోరిన ఎంపీడీవో హేమలత దేవి.



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, మార్చి 27 :**
చిలకలూరిపేట : ఎడ్లపాడు పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆధార్ నమోదు కేంద్రాన్ని మండల వాసులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో హేమలత దేవి కోరారు. చిన్నారులకు కొత్త ఆధార్ నమోదు, ఆధార్ బయోమెట్రిక్, చిరునామాలో మార్పులు చేర్పులు తదితర సేవలో నమోదు కేంద్రంలో అందజేస్తున్నట్లు తెలిపారు.

## బాపట్ల బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా కంచర్ల అవినాష్







**పెన్ పవర్ బ్యూరో బాపట్ల మార్చి 27:**
బాపట్ల జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా కంచర్ల అవినాష్ ను అసోసియేషన్ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు స్నేహశీలి మృదు స్వభావి అయినా కంచర్ల అవినాష్ గతంలో బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా రెండు పర్యాయములు అందరిని కలుపుకొని స్నేహభావంతో పనిచేశారు మరల గురువారం జరిగిన బార్ అసోసియేషన్ ఎన్నికల్లో కంచర్ల అవినాష్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ సందర్భంగా కంచర్ల అవినేష్ ను ప్రముఖులు పలువురు అవినాష్ మిత్రమండలి సభ్యులు ప్రత్యేక శు భాకాంక్షలు అభినందనలు తెలియజేస్తూ మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్ప గుచ్చాలను అందజేశారు.

## కంకటపాలెం గ్రామంలో మక్కా మసీదు షాపులు ప్రారంభోత్సవం

### ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు





**పెన్ పవర్ బ్యూరో బాపట్ల మార్చి 27:**
బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు ఈ కార్యక్రమంలో మండలం పార్టీ అధ్యక్షులు ముక్కామల సాంబశివరావు , రివిపూడి నాగ మల్లేశ్వరరావు ,గ్రామ పార్టీ అధ్యక్షులు యార్లగడ్డ సుబ్బారావు ,మద్దిరాల అన్నమ్మ ,మల్లి బోయిన గోపి చుక్కా పరమేశ్వరావు ,వందనం,ఉమర్ ,మునీర్ ,ఇంతాయాజ్ మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయ పంట పొలాలు సందర్శించిన జిల్లా అధికారులు!

## వరి, కూరగాయలు, పంటలు పరిశీలన

**బెల్లంకొండ మార్చి 27 పెన్ పవర్**
జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్ అమల్లో భాగంగా గుంటూరులో మూడు రోజుల పాటు ఏర్పాటుచేసిన రాష్ట్రస్థాయి శిక్షణ కార్యక్రమంలో భాగంగా బెల్లంకొండ మండలంలోని నాగిరెడ్డిపాలెం, చంద్రాజుపాలెం, కందిపాడు గ్రామాల్లోని ప్రకృతి వ్యవసాయ విధానంలో సాగు చేస్తున్నటువంటి వరి, దొండ, పంట పొలాలు, ఏటీఎం, 5 లేయర్ మోడల్ను రాష్ట్రస్థాయి వెలుగు వ్యవసాయ శాఖ మరియు ప్రకృతి వ్యవసాయ శాఖ మూడు రోజుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు డిఆర్డిఏ డిపిఎమ్స్ వ్యవసాయ శాఖ మండల వ్యవసాయ అధికారులు వ్యవసాయ సంయుక్త ఉపసంశ్యాలకులు పల్నాడు జిల్లా బెల్లంకొండ మోడల్ మండలంలోని వ్యవసాయ, వెలుగు, అనుబంధ శాఖల వివిధ జిల్లా అధికారులు గురువారం సందర్శించారు. ఈ కార్యక్రమానికి స్టేట్ రిసోర్స్ పర్సన్ రామచంద్రరావు, పల్నాడు జిల్లా ప్రాజెక్టు మేనేజర్ కే అమల కుమారి అధ్యక్షతన నిర్వహించారు. నాగిరెడ్డి పాలెం గ్రామంలోని టీ. మాధవి అనే రైతు ప్రకృతి వ్యవసాయ విధానం లో పండిస్తున్నటువంటి వరి పంట లో 5 అడుగుల వెడల్పు గట్టు %ఉ% ఆకారంలో చేసి గట్లపై ఆకుకూరలు, పండ్ల మొక్కలు, బంతి, అంతర్ పంటలు వేయటం ద్వారా అతను ఆదాయం వచ్చి, ఖర్చు తగ్గి అధిక దిగుబడి పొందారని, అదేవిధంగా రసాయన పద్ధతులు పండించినటువంటి వరి పంటల నాణ్యత తగ్గి, దిగుబడి కూడా తగ్గిందని బృందానికి జిల్లా ప్రాజెక్టు మేనేజర్ కే. అమలుకుమారి తెలియజేశారు. కే జ్యోతి ఏటీఎం మోడల్ లో 21 రకాల దుంప, ఆకుకూరలు, కూరగాయలు, తీగజాతి వేసినటువంటి (ఎనీ టైం మనీ) మోడల్ నెలకు 12 వేల రూపాయలు ఆదాయం వచ్చిందని, అదేవిధంగా ఆరోగ్యకరమైన ఉత్పత్తులు మా కుటుంబంతో పాటు గ్రామంలోని రైతులకు కూడా





ఉత్పత్తులు అందజేయటం జరుగుతుందని తెలిపారు. అనంతరం గ్రామంలోని( ఎన్ పి ఎం ) ప్రకృతి వ్యవసాయ వనరులు విక్రయ కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రకృతి వ్యవసాయ సార్వత్రిక సూత్రాల, ఈ సూత్రాలు రైతులు తమ పొలంలో పాటిస్తే భూమి ఆరోగ్యంగా ఉండి పంట దిగుబడి కూడా పెరుగుతుందని, వచ్చిన అధికారులకు వివరించారు. అదేవిధంగా ఘనజీవామృతం , ద్రవ జీవామృతం, బీజామృతం, విత్తన గుళికలు లైవ్ లో తయారుచేసి వాటి ఉపయోగాల గురించి, సలహాలు సూచనలు ఇచ్చారు. నాగిరెడ్డి పాలెం లోని రైతు సేవా కేంద్రం నందు ఏర్పాటుచేసిన ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల కేంద్రాన్ని పరిశీలించి, మహిళా సంఘాల ద్వారా గ్రామంలో ప్రకృతి వ్యవసాయ విధానాలు పాటిస్తున్నటువంటి గ్రామ సమైక్య సంఘ సభ్యులతో వారు పండిస్తున్నటువంటి పంటలు, పెరటి తోటలు, పలు అంశాలపై ముఖాముఖి చర్చించడం జరిగింది. చంద్రాజుపాలెం గ్రామంలోని రైతు జగన్నాథం ప్రకృతి వ్యవసాయ విధానంలో 5 లేయర్ మోడల్ లో పండిస్తున్నటువంటి పలు రకాలైన పండ్ల జాతి, దుంప జాతి,ఆకుకూరలు, సందర్శించి రైతుని వివరాలు అడిగి తెలుసుకున్నారు. కందిపాడు గ్రామంలో మిట్టల నాగమల్లేశ్వరరావు ప్రధాన పంట దొండ అంతర పంటలుగా టమాట బీర దోస వేయడం జరిగింది. దీని ద్వారా రైతుకు నిరంతర ఆదాయం లభిస్తుంది. అదేవిధంగా ప్రధాన పంట వేసే ముందు రైతులు పీఎండిఎస్ 31 రకాల విత్తనాలు వేసి 45 రోజుల తర్వాత కలయిదుని ప్రధాన పంట సాగు చేయటం వలన భూమిలో సూక్ష్మజీవులు అభివృద్ధి చెంది ప్రధాన పంటకు కావలసిన సూక్ష్మ పోషకాలు అందించి పంట ఆరోగ్యంగా ఉండి రైతులు అధిక దిగుబడులు కూడా పొందుతారని ఈ విధంగా రైతులు పంటలను సాగు చేస్తున్నారని ప్రకృతి వ్యవసాయ అధికారులు ఆయా జిల్లా అధికారులకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీపీఎం ప్రేమ్ రాజ్, మండల వ్యవసాయ అధికారి కృష్ణయ్య, జిల్లా, డివిజన్, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# అన్ని గుణముల లో కెల్లా గొప్ప గుణం దానగుణం అదే చిన్న సత్తార్ కుమారుల గొప్పదనం- మర్రి రాజశేఖర్.





**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, మార్చి 27 :**
చిలకలూరిపేట : పఠాన్ చిన సత్తార్ ఖాన్ జ్ఞాపకార్థం గురువారం 1600 మంది కుటుంబాలకు రంజాన్ పండుగ రోజు వినియోగించే 15 రకాల నిత్యావసర సరుకులను వారి కుమారులు పఠాన్ సుభాని, పఠాన్ యూసుఫ్, పఠాన్ యాసీన్ శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ చేతుల మీదగా పేద వారికి అందజేయించారు.ఈ సందర్భంగా సుభాని, యూసుఫ్ మాట్లాడుతూ మేము చేస్తున్న ఈ సేవా కార్యక్రమాలకు మమ్మ వెన్నుతట్టి ప్రోత్సహిస్తున్న మా అభిమాన నాయకులు మర్రి రాజశేఖర్ కి ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న మర్రి రాజశేఖర్ మాట్లాడుతూ అన్ని గుణాములలో గొప్ప గుణం దాన గుణం అని అది వారి తండ్రి నుండి వారు పుణికి పుచ్చుకున్నారని అన్నారు. గత 30 సంవత్సరాలు నుండి అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నారని విద్యార్థులకు ఫీజులు కట్టడం, హాస్పిటల్ లో ఉన్న రోగులకి అవసరమైన ఆర్థిక సహాయం చేయడం, పేదలకు సేవ చేయటం, ట్రైసైకిల్ అందజేయడం కరోనా సమయంలో ఇలా వారి సంపాదనలో అధిక భాగం ఇలా అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నారన్నారు. ఇటువంటి కుమారులను కన్న ఆ తండ్రి జన్మ ధన్యం అని వారు ఇంకా భవిష్యత్తులో అనేక సేవా కార్యక్రమాలు చేయాలని అందుకు భగవంతుని ఆశీస్సులు వారిపై ఎప్పుడూ ఉండాలని నేను కోరుకుంటున్నాను అని మర్రి రాజశేఖర్ అన్నారు.అనంతరం పేదలకు నిత్యవసరాల తోఫా ని మర్రి రాజశేఖర్ అందించారు.ఈ కార్యక్రమంలో ఆరాధ్యుల రామకృష్ణ, పఠాన్ నజీర్, మట్ట హరి, అరవపల్లి వీరాఆంజనేయులు, మెరుగు జానీ, నాగూర, షఫీ, రవి, బోసు, రియాజ్,దిలీప్, రవి, సాదిక్, రఫీ,యాసీన్, రెహమాన్, లక్ష్మీనారాయణ, అరలయ్య, యేసు రత్తయ్య, తియ్యగూర నరేంద్ర రెడ్డి,నిడమానూరి హనుమంతరావు, ప్రతిపాటి విజయ్, కొప్పుల రత్నకుమార్, లింగాల విజయ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాద బాధితులకు ఆర్థిక సహాయం



**పెన్ పవర్ బ్యూరో బాపట్ల మార్చి 27:**
ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదం సంభవించి కట్టు బట్టలతో రోడ్డుపై నిలిచిన బాధిత కుటుంబానికి తమ వంతు అండగా నిలుస్తామని ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ కార్యదర్శి బత్తుల యజ్ఞ సురేష్ అన్నారు. కర్లపాలెం మండలం దమ్మనవారిపాలెం గ్రామానికి చెందిన నలమోలు అర్జునరావు ఇల్లు మంగళవారం అర్ధరాత్రి అగ్ని ప్రమాదంలో పూర్తిగా ఇల్లు కాలిపోవడంతో ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ సభ్యులు గురువారం కొంత ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ అగ్ని ప్రమాదంలో బాధితులకు సుమారు పది లక్షల మేర ఆస్తి నష్టం వాటిల్లినదని వాపోతున్నారు. ఈ సందర్భంగా కార్యదర్శి బత్తుల సురేష్ మాట్లాడుతూ అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయి కట్టుబట్టలతో రోడ్డు మీద ఉన్న బాధితులకు ఆర్థిక సహాయం అందజేయటం జరిగినది అన్నారు. రాత్రి సమయంలో ప్రమాదం సంభవించడం వలన ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని రోడ్డుపై నిలుచున్నామని, ఇంట్లో ఉన్న సామాగ్రి మొత్తం, 10 సవర్ల బంగారం అగ్నికి ఆహుతి అయినాయని అన్నారు. బాధితులకు మరికొన్ని స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి సహాయం అందించాలని కోరారు. అధికారులు, ప్రభుత్వం స్పందించి తగిన న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు వేజండ్ల శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు మద్దిబోయిన గోపి, ట్రెజరర్ జోగి సువర్ణ రాజు, సభ్యులు నందిపాటి శ్రీరాం సునీల్, మాడసాని బాలాజీ, విన్నకోట శ్రీనివాసరావు, యాసం రాజా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సినీ హీరో రామ్ చరణ్ జన్మదిన వేడుకలు







**చీరాల,పెన్ పవర్,మార్చ్ 27**
చీరాల ప్రభుత్వ వైద్యశాలలో సినీ హీరో రామ్ చరణ్ పుట్టినరోజు సందర్భంగా రక్తదాన కార్యక్రమం నిర్వహించి అనంతరం దేశాయిపేట వృద్ధాశ్రమం నందు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సినీ పరిశ్రమలో అందరు తండ్రి పేరు చెప్పుకొని పైకి వచ్చేవారే కానీ తండ్రికి మించిన తనయుడిలా రాంచరణ్ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని అన్నారు. జన్మదిన వేడుకలు జరుపుకోవడం చాలా ఆనందంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిరంజీవి యువత ఉపాధ్యక్షులు మామిడాల శ్రీనివాసరావు, రాధా రంగ మిత్రమండలి బాపట్ల జిల్లా అధ్యక్షులు గోకుల కిరణ్ బాబు,జనసేన ఉమ్మడి ప్రకాశం జిల్లా కార్యదర్శి గూడూరు శివరాం ప్రసాద్, టిడిపి పట్టణ అధ్యక్షుడు గజవల్లి శ్రీనివాసరావు, టి రాజ్ కుమార్, ఆర్ అనిల్, పి కృష్ణమూర్తి, పి శేఖర్, పి అనిల్, వీర మహిళలు లక్కాకుల లక్ష్మి, వీరమ్మ, భాగ్యలక్ష్మి, కోటేశ్వరి, నాగలక్ష్మి, శిల్ప, జ్యోతి, ప్రసన్న, జనసేన పార్టీ విర మహిళలు, అభిమానులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నోటి పరిశుభ్రతను పాటించాలి

## ప్రభుత్వాసుపత్రిలో వరల్డ్ ఓరల్ హెల్త్ డే

**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, మార్చి 27 :**
చిలకలూరిపేట: నోటి సంబంధ వ్యాధులు రాకుండా ప్రతి ఒక్కరూ రోజుకు రెండుసార్లు బ్రష్ చేసుకోవాలని, నోటిని పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రభుత్వాసుపత్రి సుపరిండెంటెండ్ డాక్టర్ లక్ష్మీకుమారి చెప్పారు. గురువారం పట్టణంలోని ప్రభుత్వాసుపత్రిలో దంతవైద్యురాలు డాక్టర్ భాగ్యమ్మ ఆధ్వర్యంలో వరల్డ్ ఓరల్ హెల్త్ డే ను నిర్వహించారు. ముందుగా రోగులకు ఓరల్ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. ఆసుపత్రి లో ఉన్న రోగులు, పారిశుధ్య కార్మికులకు, ఆశావర్కర్లకు నోటి పరిశుభ్రత గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా నోటి పరిశుభ్రతపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా దంతవైద్యురాలు డాక్టర్ భాగ్యమ్మ మాట్లాడుతూ నోరు ఎంత ఆరోగ్యంగా ఉంటే మనం అంత ఆరోగ్యవంతంగా ఉంటామని, నోరు పరిశుభ్రంగా లేకపోతే నోటిలో ఎన్నో రకాల సూక్ష్మజీవులు తిష్టవేసి మన ఆరోగ్యంపై ప్రభావం చూపుతాయన్నారు. నోటి ఆరోగ్యం ఎంత బాగుంటుందో అంతగా వ్యాధులు రాకుండా చూసుకోవచ్చుని, నోరు, దంతాలు, నాలుక,




చిగుళ్లు మన ఆరోగ్యాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తాయని వెల్లడించారు. ఎక్కువ మొత్తంలో చక్కెర వినియోగం, పొగాకు నమలడం, మద్యం సేవించడం, సరైన పరిశుభ్రత పాటించకపోవడం వంటి కారణాలతో నోటి ఆరోగ్యం దెబ్బతింటున్నదని చెప్పారు.కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు డాక్టర్ అమృత, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని

**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, మార్చి 27 :**
చిలకలూరిపేట : స్థానిక 20 వార్డు లోని ముస్లిం లు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ముఖ్య అతిథులు మున్సిపల్ చైర్మన్ షేక్. రఫాని మరియు వార్డు మాజీ కౌన్సిలర్ గంజి పోలయ్య లు ముఖ్య అతిథిలుగా పాల్గోనీ ఇఫ్తార్ విందు స్వీకరించారు, ఈ సందర్భంగా వారు ఇరువురు మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో ఆచరించే కఠోర ఉపవాసం, దైవ





ప్రార్థనలు ఆధ్మాత్మికతను, జీవిత పరమార్థాన్ని తెలియజేస్తూ, క్రమశిక్షణను పెంపొందిస్తుందన్నారు , మానవత్వానికీ, త్యాగానికీ రంజాన్ పండగ ప్రతీక అని , రంజాన్ ఉపవాస దీక్షలు ఫలించాలని ఆ అల్లాను వేడుకుంటున్నట్లు తెలిపారు, ఈ కార్యక్రమంలో 20 వార్డ్ ముస్లిం యూత్ ఆదాం,కరిముల్లా,రజాక్,మస్తాన్వలి, పెద్ద ఎత్తున ముస్లిం సోదరులు పాల్గోన్నారు.




పెన్ పవర్
నెల్లూరు । తిరుపతి । చిత్తూరు

# కమర్షియల్ టాక్స్ ఆఫీస్ ఇక అడ్రస్ మార్పు

**దీని వెనుక అసలు రహస్యం ఇదా....**

**సంవత్సరమునకు 10 లక్షల రూపాయల వరకు భవన యజమానికి ప్రయోజనం చేకూరనున్నదా.....**

**కావలి పెన్ పవర్ మార్చ్ 27**

కావలి పట్టణంలో వాణిజ్య పన్నుల అధికారి కార్యాలయము ప్రస్తుతం సాయిబాబా గుడి ట్రంకు రోడ్డుకి కూత వేటులో సుదీర్ఘంగా 20 సంవత్సరాలు ఈ భవనంలోనే ఈ కార్యాలయం ఉన్నది ఉన్నత అధికారులకు దూరప్రాంత వినియోగదారులకు ప్రజలకు అలాగే ఆర్టీసీ బస్టాండు కూత వేటులో ఈ ప్రభుత్వ వాణిజ్య పనుల కార్యాలయము అనుకూలంగా ఉంది అయితే ప్రస్తుతం కొన్ని రాజకీయ కారణాల వలన మరి ఆ భవన యజమానికి అధికారులకు సమన్వయం కుదరకపోవడం వలన ఈ భవనము ఇక్కడ నుంచి వేరే కొత్త ప్రదేశానికి మార్చనున్నట్లు సమాచారం ఈ సమాచారాన్ని అందుకున్న పాత్రికేయులు గురువారం కమర్షియల్ టాక్స్ ఆఫీస్ అధికారి ధనలక్ష్మి దగ్గరికి వెళ్లి వివరణ కోరగా వారు మాట్లాడుతూ,నేను ఇటీవలనే బాధ్యతలు తీసుకున్నానని నేను బాధ్యతలు తీసుకోక ముందే ఈ భవనం ఉన్నత అధికారుల నుంచి మార్చేందుకు ప్రణాళిక సిద్ధమైపోయిందని, విషయమైతే తెలుసని, లెక్కలు వగైరా కార్యక్రమాలు పూర్తయిన తర్వాత ఈ కార్యాలయం నూతన భవనంలోకి మారుతుందని వారు తెలిపారు. అంతేకాకుండా ఈ భవనం యజమాని పిలిచి మాట్లాడడం జరిగిందని, ఇక్కడ వసతులు కూడా సిబ్బందికి, వచ్చిన ప్రజలకు సరిగా లేవని, అంతేకాకుండా భవన యజమాని నీ పిలిచి మేము విషయం అడిగినప్పుడు సరేనండి మాకు ఈ భవనం అవసరము ఇబ్బంది లేదు అని చెప్పడం జరిగిందని వారు తెలిపారు. అంతేకాకుండా మీ దగ్గర నుంచి ఏమైనా అర్జీ ఇస్తే ఉన్నత అధికారులకు పంపిస్తామని వారు తెలిపారు. అయినప్పటికీ వారు సానుకూలంగా స్పందించలేదని అలాగే ఈ భవనంలో వసతులు కూడా సరిగా లేని కారణంగా ఈ భవనము మార్చాల్సి వస్తుందని, అంతేకాకుండా రాజకీయ పరిస్థితులు కూడా ఉన్నాయని బాహ్యంగా చెప్పక పోయినప్పటికీ అంతరంగంగా రాజకీయంహస్తం ఉందని, అలాగే కొత్త భవనానికి ఈ కార్యాలయం మార్చినప్పుడు అక్కడ ప్రదేశము సౌకర్యవంతముగా లేకపోయినప్పటికీ దీని వెనకాల అదృశ్య హస్తము బాగా పనిచేస్తుందని విశ్వసనీయ సమాచారం. ఈ భవనము నూతన కార్యాలయంలోకి మార్చినప్పుడు వినియోగదారులు, ఉన్నత అధికారులకు, లైసెన్స్ తీసుకోవాల్సిన వినియెగా దారులు ఎలాగైనా సరే అసౌకర్యానికి గురికావాల్సిందేనా... ఈ ప్రదేశంలో పార్కింగ్ లేదు, ఎక్కువ కాలేజీలు, వైద్యశాలలు, ట్రాఫిక్ రద్దీ ఎక్కువగా ఈ ప్రాంతంలో ఉంటుంది, అనేక సమస్యలతో ఈ నూతన కార్యాలయం స్వాగతం పలుకుతుంది. ఈ నూతన భవన భవనంలోకి ఈ కార్యాలయం మార్చి నందు వలన భవన యజమానికి సంవత్సరానికి సుమారు పది లక్షల రూపాయ లు ప్రయోజనం చేకూరనుంది ఇంతకీ ఇది ఎవరికి చేరనున్నది అనేది ప్రశ్న... ఒకరి స్వార్థం కోసం ప్రజలను, వినియోగదారులను ఇబ్బందులకు గురి చేయడం ఎంతవరకు న్యాయం..... ప్రజా ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని సామాన్య మానవునికి సైతం అందుబాటులో ఉండే ఈ కార్యాలయాన్ని మార్చడం ఎంతవరకు సమంజసం.... ఎవరీ రాజకీయ అదృష్ట హస్తము అనేది ప్రజలకు అంతు చిక్కని ప్రశ్న....?. ఈ విషయంపై రాష్ట్ర ప్రభుత్వం, ఉన్నత అధికారులు కావలి శాసనసభ్యులు ఈ విషయంపై ఆలోచించాలని కావలి పట్టణ ప్రజలు, వ్యాపార వర్గాలు వారు కోరుతున్నారు.

## ఈవీఎం గోడౌన్ తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్





**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్,మచిలీపట్నం, మార్చి 27**

జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ సాధారణ( త్రైమాసిక ) తనిఖీల్లో భాగంగా గురువారం కలెక్టరేట్ ప్రాంగణంలో ఉన్న ఈవీఎం గోడౌను తనిఖీ చేసి గోడౌను కు ఉన్న సీలును,అక్కడ ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ను పరిశీలించి రిజిస్టర్ లో సంతకం చేశారు.అక్కడ విధులు నిర్వహిస్తున్న సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ తనిఖీల్లో జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ,డిఆర్ఓ కే చంద్రశేఖర రావు, కలెక్టరేట్ ఎలక్షన్ సెల్ సిబ్బంది కలెక్టర్ వెంట ఉన్నారు.

## కార్డ్స్ సంస్థ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు బట్టలు బుక్స్ పంపిణీ





**చీరాల ,పెన్ పవర్, మార్చ్ 27**

చీరాల మండలం తోటవారిపాలెం గ్రామ పంచాయతీలోని వీరయ్య నగర్ లోనీ ప్రాథమిక పాఠశాల నందు గురువారం కార్డ్స్ సంస్థ ఆధ్వర్యంలో ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులకు దుస్తులు మరియు బుక్స్ పంపిణీ చేయడం జరిగింది అని కార్డ్స్ సంస్థ వ్యవస్థాపకులు నాదెండ్ల కోటేశ్వరరావు ఈ కార్యక్రమంలో తెలియపరిచారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు ఎండాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి విద్యార్థిని విద్యార్థులు ఎక్కువ శాతం నీరు తాగవలనని, ఎండలో ఎక్కువగా బయటకు రాకూడదని,సెల్ఫోన్ కు దూరంగా ఉండాలని, కాటన్ దుస్తులు ధరించాలని ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో కార్డ్స్ సంస్థ వ్యవస్థాపకులు నాదెండ్ల కోటేశ్వరరావు, సచివాలయ కార్యదర్శి జ్యోతి, వెల్ఫేర్ కార్యదర్శి మారుతి నారాయణ, మహిళా కానిస్టేబుల్ రేణుక, గడ్డం సుబ్బారావు ,గుత్తి శ్రీనివాసరావు, సలగల యెహోషువ తోట కోటేశ్వరమ్మ, ప్రతాప్ ,హెడ్మాస్టర్ శ్రీనివాస్ రావు, భూలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# అసంపూర్తి ఇళ్ల నిర్మాణంపై దృష్టిపెట్టండి

**ప్రభుత్వ సాయం వివరించి ఇళ్లు పూర్తయ్యేలా చర్యలు చేపట్టండి : మాజీమంత్రి ప్రత్తిపాటి**

**గృహనిర్మాణశాఖ సమీక్షలో అధికారులకు స్పష్టం చేసిన ప్రత్తిపాటి**

**అందరికీ ఇళ్లు పథకంలో పేదల సొంతింటికల సాకారానికి కూటమిప్రభుత్వం చేపట్టిన చర్యల్ని ప్రజలకు వివరించండి: పుల్లారావు .**

**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, మార్చి 27 :**

చిలకలూరిపేట : 2014-19, 2019-24 లో నియోజకవర్గవ్యాప్తంగా మంజూరైన ఇళ్లు, మధ్యలో నిలిచిపోయిన వాటిపై అధికార యంత్రాంగం దృష్టిపెట్టాలని, అసంపూర్తి ఇళ్ల లబ్ధిదారులతో మాట్లాడి, కూటమిప్రభుత్వ సహాయ నిర్ణయాలు వివరించి ఇళ్ల నిర్మాణం జరిగేలా చూడాలని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సూచించారు. గురువారం ఆయన తన నివాసంలో గృహనిర్మాణ అధికారులతో నియోజకవర్గ స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశానికి పీడీ ఎస్.వేణుగోపాల్, ఈఈ బీ.శివలింగం, మండలాల ఏఈలు కూటమినేతలు హాజరయ్యారు. సమావేశంలో ఎన్టీఆర్ గృహనిర్మాణ పథకం కింద 2014-19, 2019-24మధ్య వివిధ విభాగాల కింద మంజూరైన ఇళ్లు, అసంపూర్తిగా నిలిచిన, పూర్తైన ఇళ్ల వివరాలు, లబ్ధిదారుల సమాచారంపై మాజీమంత్రి అధికారుల్ని ఆరాతీశారు. 2014-19 మధ్య వివిధదశల్లో 1820 ఇళ్లు నిలిచిపోయాయని, 2019-24 మధ్య దాదాపు 2652 ఇళ్లు ఆగిపోయాయని అధికారులు చెప్పగా, తక్షణమే వాటి పున: నిర్మాణంపై దృష్టిపెట్టాలని ప్రత్తిపాటి అధికారుల్ని ఆదేశించారు. అవసరమైతే లబ్ధిదారులతో మాట్లాడి ప్రభుత్వం అందించే చేయూత గురించి తెలియచేసి, ఇళ్లు పూర్తయ్యేలా చూడాలన్నారు. 2014-19 మధ్య ఆగిపోయిన ఇళ్లకు రూ.1,61,000, 2019-24 మధ్య నిలిచిపోయిన ఇళ్లకు రూ.1,80,000లు కూటమిప్రభుత్వం ఇవ్వడానికి సిద్ధమైన విషయం లబ్ధిదారులకు తెలియచేయాలన్నారు. అందులో అదనంగా బీసీ, ఎస్సీ లబ్ధిదారులకు రూ.50వేలు, ఎస్టీలకు రూ.70వేలు ఇవ్వనున్న విషయం తెలియచేయాలని, ప్రభుత్వ సాయం అందుతుందనే నమ్మకం కలిగితే లబ్ధిదారులు ఇంటి నిర్మాణంపై దృష్టి పెడతారని ప్రత్తిపాటి తెలిపారు.



**పీఎంఏవై తొలిదశ ఇళ్ల నిర్మాణం, రెండోదశ లబ్ధిదారుల ఎంపిక త్వరగా పూర్తిచేయండి..**

అదేవిధంగా పీఎంఏవై తొలిదశ ఇళ్ల నిర్మాణ సమస్యల్ని కూడా వెంటనే పరిష్కరించాలని ప్రత్తిపాటి అధికారులకు చెప్పారు. రెండోదశ లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరగాలని, అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి ఇల్లు మంజూరుచేయాలని మాజీమంత్రి స్పష్టంచేశారు. ఇళ్ల నిర్మాణ ప్రక్రియను సులభతరం దిశగా ప్రభుత్వం అనేక నిర్ణయాలు తీసుకుంటోందని, పట్టణప్రాంతాల్లో 100 గజాల్లోపు నిర్మాణాలకు ప్లాన్ అప్రూవల్ నుంచి మినహాయింపు ఇచ్చిందన్నారు. అందరికీ ఇళ్లు పథకంలో భాగంగా చంద్రబాబు ప్రభుత్వం గ్రామాల్లోని పేదలకు 3 సెంట్లు, పట్టణ ప్రాంతాల్లోని పేదలకు 2 సెంట్లు స్థలం ఇవ్వాలని నిర్ణయించిందని, దీనిపై అధికారులు విస్తృతంగా అవగాహన కల్పించాలని పుల్లారావు తెలిపారు. దారిద్ర్యరేఖకు దిగువన ఉండేపేద కుటుంబాలకు ఉచితంగానే ఇళ్ల స్థలాలు ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధమైందని, అవసరమైతే భవిష్యత్ లో ఇంటినిర్మాణం కూడా చేస్తుందని ఎమ్మెల్యే చెప్పారు. సమావేశంలో జనసేన ఇంచార్జి తోట రాజా రమేష్, టీడీపీ నాయకులు నెల్లూరి సదా శివరావు, జవ్వాజి మధన్ మోహన్, షేక్ ఖాదర్ భాషా తదితరులున్నారు.

# 'పుర'ప్రజల అరచేతిలో మిత్రుడు

**నిత్య జీవిత సమస్యలకు పరిష్కారాలు**

**-అందుబాటులోకి వచ్చిన యాప్ సేవలు**




**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, మార్చి 27 :**

చిలకలూరిపేట : నిద్ర లేచింది మొదలు నిత్యం అనేక సమస్యలు సగటు నగర, పట్టణ వాసిని వేధిస్తుంటాయి. పరిష్కారానికి ఎవరిని సంప్రదించాలో తెలియక ఇబ్బందులు పడుతుంటారు. ఉరుకుల పరుగుల జీవనంలో కార్యాలయాల చుట్టూ తిరిగే సమయం లేక సతమతమవుతుంటారు. ఇలాంటి పరిస్థితిలో ఇంటి నుంచి కాలు కదపకుండానే పరిష్కరించుకునేందుకు ఓ మిత్రుడిలా సహకారం అందిస్తుంది పురమిత్ర యాప్. పుర, నగరపాలక సంస్థలతో ముడిపడిన సమస్యల నుంచి గట్టెక్కేలా ప్రజల చేతికి ప్రభుత్వం ఈ మిత్రుడిని సహాయకారిగా అందించింది.

సమస్త సేవలు ఇక అరచేతిలోనే..

మొత్తం 119 రకాల సేవలు: తాగునీరు, పారిశుద్ధ్యం, వీధి దీపాలు, ఇళ్లలో చెత్త సేకరణ, ఇంటి పన్ను చెల్లింపు, భవన నిర్మాణ అనుమతులు, ఆక్రమణలు, ప్రజారోగ్యం, దోమలు, కుక్కల బెడద, రహదారులపై గుంతలు, జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు, కుళాయిల ఏర్పాటు, పేదరిక నిర్మూలనకు సంబంధించిన పథకాలు వంటివి మొత్తం 119 రకాల సేవలు అందుతాయి.

పౌరులెవరైనా ప్లే స్టోర్ నుంచి పురమిత్ర యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. డౌన్‌లోడ్ తర్వాత మన మొబైల్ నంబర్ ఎంటర్ చేస్తే, వచ్చే ఓటీపీ ద్వారా యాప్‌లోకి ప్రవేశించవచ్చు. అనంతరం మన చిలకలూరిపేట మున్సిపాలిటీని ఎంచుకొని యాప్ ద్వారా మొబైల్‌లో టైప్ చేసి సందేశంగా పంపొచ్చు. లేకుంటే వాయిస్ రూపంలోనూ పంపేందుకు అవకాశం ఉంది.